కొనసాగిన గూండారాజ్

రెండో విడత తొలి రోజే రాక్షసకాండ

- **వేముల, వైఎస్సార్ జిల్లా: ముగ్గురికి తీవ్ర గాయాలు. వేముల, పెండ్లూరు, వి.కొత్తపల్లి, గొందిపల్లి, ముబ్బుచింతలపల్లె క్లస్టర్ అభ్యర్థులు నామినేషన్లకు బయలుదేరారు. వేముల హైస్కూల్ వద్ద డీఎస్పీ మురళీనాయక్, పోలీసులు సర్పంచ్ అభ్యర్థులను అడ్డుకున్నారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద టీడీపీ వర్గీయుల రాళ్ల దాడిలో మాలిక్, గంగులయ్య, బ్రహ్మారెడ్డి తీవ్రంగా గాయపడ్డారని, చలపతిపైనా దాడి జరిగిందని వివరించారు.**
- భద్రంపల్లి, తొండూరు మండలం: ఉమాదేవి చేతికి గాయం. నామినేషన్ వేసేందుకు వెళ్లిన వైయస్సార్సీపీ మద్దతు అభ్యర్థి ఉమాదేవిని టీడీపీ వర్గీయులు అడ్డుకుని దాడి చేశారని స్థానిక పార్టీ నేతలు తెలిపారు. దాడిలో ఆమె చేతికి తీవ్ర గాయమైంది.
- **అనంతవరం-నాగవరం, పల్నాడు జిల్లా: మహిళలపై లాఠీచార్జి. నాగవరంలో నామినేషన్లకు వెళ్తున్న అనంతవరం వారిని పోలీసులు అడ్డుకున్నారు. అభ్యర్థి భర్తతోపాటు గ్రామ నాయకులను క్రోసూరు స్టేషన్‌కు తీసుకెళ్లి, అక్కడి నుంచి సత్తెనపల్లికి తరలించేందుకు ప్రయత్నించారని మహిళలు అందోళనకు దిగారు. పోలీసులు లాఠీలు ప్రయోగించడంతో పలువురు గాయపడ్డారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు. క్రోసూరు ఎస్సై రవికుమార్ బూటుకాలితో తన్ని జుట్టు లాగడంతో అన్నపురెడ్డి సీతారావమ్మ స్పృహ కోల్పోయారు. ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. తమ వాహనాల్లో పోలీసులే కర్రలు, రాళ్లు పెట్టారని కూడా ఆ పార్టీ నేతలు ఆరోపించారు.**
- సురభి, చక్రాయపేట మండలం: ఆనందరెడ్డికి గాయాలు. కర్రలు, రాడ్లతో గ్రామస్థులను భయపెట్టి, నామినేషన్ కేంద్రానికి వెళ్తున్న వైయస్సార్సీపీ మద్దతుదారులను టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారని స్థానిక నేతలు తెలిపారు. అక్కడ జరిగిన రాళ్ల దాడిలో బ్రహ్మదేవుని ఆనందరెడ్డి సహా కార్యకర్తలు గాయపడినట్లు వివరించారు.
- **చక్రాయపేట: పెట్రోల్ బాంబులు, సీసాలతో దాడి. వైయస్సార్సీపీ కార్యకర్తలపై పెట్రోల్ బాంబులు, సీసాలతో దాడి జరిగింది. పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు.**
- పాములపాడు, కమలాపురం మండలం: రైతు నేతపై కర్రలతో దాడి. పంచాయతీ నామినేషన్ల సందర్భంగా వైయస్సార్సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డిపై టీడీపీ వర్గీయులు కర్రలతో దాడి చేశారని పార్టీ నేతలు తెలిపారు.
- **బందర్లపల్లి, నంద్యాల జిల్లా: వార్డు అభ్యర్థిపై దాడి.. మహిళ పత్రాల చించివేత. కొలిమిగుండ్ల మండలంలో వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న రామకృష్ణను నామినేషన్ వేయొద్దని టీడీపీ వర్గీయులు హెచ్చరించారని, పోటీ చేస్తామని చెప్పడంతో ఇళ్ల వద్దకు వచ్చి దాడి చేశారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు. అదే గ్రామంలో మరో మహిళా అభ్యర్థి నామినేషన్ పత్రాలు చించేశారని చెప్పారు. కనకాద్రిపల్లి, తుమ్మలపెంట అభ్యర్థులను అడ్డుకునేందుకు కూడా టీడీపీ శ్రేణులు మోహరించాయని ఫిర్యాదు చేశారు.**
- రొంపిచర్ల, చిత్తూరు జిల్లా: మాజీ జడ్పీటీసీపైనా దాడి. మాజీ జడ్పీటీసీ రెడ్డిశ్వర్‌రెడ్డి, నామినేషన్లకు వచ్చిన సర్పంచ్ అభ్యర్థులపై టీడీపీ వర్గీయులు దాడి చేశారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు. కేంద్రానికి తాళం వేస్తుంటే పోలీసులు చూస్తూ ఉండిపోయారని, నామినేషన్‌కు వస్తే కేసులు పెడతామని ఎస్సై బెదిరించారని ఆరోపించారు. అభ్యర్థులకు లోపలికి దారి కల్పించాలంటూ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు.
- **పులివెర్ర, చిత్తూరు జిల్లా: కేంద్రం సమీపంలో అభ్యర్థుల అడ్డగింత. పుంగనూరు నియోజకవర్గంలోని పులివెర్రలో నామినేషన్లకు వచ్చిన అభ్యర్థులను టీడీపీ శ్రేణులు అడ్డుకుని, కేంద్రం సమీపంలో దాడి చేశారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు.**
- సుంకేసుల, సింహాద్రిపురం మండలం: కేంద్రంలోకి అడుగు పెడుతుండగా పత్రాల చించివేత. వైయస్సార్సీపీ మద్దతు అభ్యర్థిపై టీడీపీ వర్గీయులు దాడి చేసి, చేతిలోని నామినేషన్ పత్రాలు చించేశారని స్థానిక నేతలు తెలిపారు. అడ్డుకోవాల్సిన పోలీసులు అక్కడి నుంచి పక్కకు తప్పుకున్నారని ఆరోపించారు.
- **వేంపల్లి: షఫీర్‌కు ముళ్లకంచె.. బిందాలమిట్ట రోడ్డుపై ధర్నా. సర్పంచ్ అభ్యర్థి షఫీర్ వలీతో నామినేషన్‌కు బయలుదేరిన వైయస్సార్సీపీ శ్రేణులను బిందాలమిట్ట రోడ్డులో పోలీసులు నిలిపివేశారు. కేంద్రం వద్ద ముళ్లకంచె ఏర్పాటు చేసి అభ్యర్థిని అడ్డుకున్నారని కార్యకర్తలు తెలిపారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి ఇంటి వద్ద ఉదయమే పోలీసులు మోహరించారు. ఆయన సోదరుడు, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి రోడ్డుపై కూర్చుని అభ్యర్థిని లోపలికి పంపాలని డిమాండ్ చేశారు.**
- వేంపల్లి నాలుగో సచివాలయం-ఈ. కొత్తపల్లి: అధికారపక్ష నేతలకు ప్రవేశంపై నిలదీత. వేంపల్లిలో నాలుగో సచివాలయం వద్ద రాళ్లు, కట్టెలు పోగుచేశారని, బీటెక్ రవి అనుచరులతో కేంద్రంలోకి వెళ్లినా పోలీసులు అడ్డుకోలేదని వైయస్సార్సీపీ నేతలు ఆరోపించారు. ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అక్కడే ఉండటాన్నీ ప్రశ్నించారు. పులివెందుల మండలం ఈ.కొత్తపల్లి కేంద్రంలో టీడీపీ నేత పుష్పనాథ్‌రెడ్డి అనుచరులతో ఉన్నప్పటికీ పోలీసులు పట్టించుకోలేదని తెలిపారు.
- **రామిరెడ్డిపల్లె, వేంపల్లి మండలం: ఐదు గ్రామాల కేంద్రంలో లాఠీచార్జి. రామిరెడ్డిపల్లె, ముత్తుకూరు, నాగూరు, పాములూరు, అయ్యవారిపల్లె అభ్యర్థులకు ఒకేచోట కేంద్రం ఏర్పాటు చేశారు. నామినేషన్ల సమయంలో నందిపల్లి మాజీ సర్పంచ్ మారం సులోచన కుమారుడు శ్రీకాంత్‌రెడ్డికి, టీడీపీ నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగాయి. ఇరువర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీలు ప్రయోగించారు.**
- ఇడుపులపాయ-గోటూరు-అలవలపాడు-చాగలేరు: దారిలోనే అడ్డంకులు. ఇడుపులపాయ సర్పంచ్ అభ్యర్థిని, గోటూరు పంచాయతీ అభ్యర్థులను టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు. అలవలపాడు క్లస్టర్‌లో అభ్యర్థులను పోలీసులు, టీడీపీ శ్రేణులు నిలువరించారని ఆరోపించారు. వేముల మండలం చాగలేరులో తమ సానుభూతిపరులపై దాడి జరిగిందని తెలిపారు.
- **నాగులగుట్టపల్లి-కె.రాజుపల్లె, చక్రాయపేట మండలం: దుకాణాలు మూయించి.. కేంద్రం వద్ద పహారా. నాగులగుట్టపల్లిలో టీడీపీ వర్గీయులు దుకాణాలు మూయించి, వైయస్సార్సీపీ అభ్యర్థులను నామినేషన్‌కు రాకుండా అడ్డుకున్నారని స్థానిక నేతలు తెలిపారు. కె.రాజుపల్లెలో పోలీసులు, టీడీపీ వర్గీయులు కేంద్రం వద్దే ఉండి అభ్యర్థులను నిలువరించారని ఆరోపించారు.**
- కణంపల్లి-పులివెందుల: అర్ధరాత్రి ఇంటికొచ్చి సెల్‌ఫోన్లు లాక్కున్నారని ఫిర్యాదు. సర్పంచ్ అభ్యర్థి ఇంటికి వచ్చిన పోలీసులు భర్త ఎక్కడున్నాడని ప్రశ్నించారని, చిత్రీకరిస్తున్న వారి ఫోన్లు లాక్కున్నారని కణంపల్లి వాసులు ఎంపీ అవినాష్‌రెడ్డికి వివరించారు. తన ఇంటి వద్ద కూడా పోలీసులు మోహరించిన నేపథ్యంలో ఎంపీ సీఐ పురుషోత్తంరాజును ప్రశ్నించారు. అనంతరం డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి అడుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని కోరారు.
- **మదూరు-మల్లెల, తొండూరు మండలం: అభ్యర్థి భర్త పోలీసుల అదుపులో.. గొన్‌పై దాడి. మదూరులో సర్పంచ్ అభ్యర్థి భర్త శంకర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు. మల్లెలలో గొన్‌పై టీడీపీ వర్గీయులు దాడి చేశారని, వాహనం దగ్ధం ఘటనను తమ పార్టీపై మోపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు.**



వేములలో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న అభ్యర్థులను అడ్డుకుంటున్న టీడీపీ గుండాలు.. రాళ్ల దాడికి దిగుతున్నా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీసులు

- తెలికి-దేవతాపురం, సింహాద్రిపురం మండలం: ప్రతిపాదకుడినీ తీసుకెళ్లారని ఫిర్యాదు. తెలికి సర్పంచ్ అభ్యర్థి రమణయ్య, ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించే శివప్రతాప్, దేవతాపురానికి చెందిన బాబులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు. మండల కన్వీనర్ శ్రీకాంత్‌ను కూడా పోలీసులు స్టేషన్‌కు తరలించారు.
- **బలపనూరు-లోమడ, సింహాద్రిపురం మండలం: బలపనూరు కేంద్రంలో పోలీసులు వైయస్సార్సీపీ మద్దతు అభ్యర్థులను అడ్డుకున్నారని, అక్కడికి వచ్చిన అంకాలమ్మగూడూరు సర్పంచ్ అభ్యర్థిని టీడీపీ వర్గీయులు అసభ్య పదజాలంతో దూషించారని స్థానిక నేతలు తెలిపారు. లోమడలో పోలీసులు, టీడీపీ మద్దతుదారులు కలిసి నామినేషన్లను అడ్డుకున్నారని ఆరోపించారు. సింహాద్రిపురం సచివాలయం గేటు దగ్గర రాళ్లు తెచ్చిపెట్టారని కూడా తెలిపారు.**
- దర్శి మండలం, ప్రకాశం జిల్లా: నాలుగు గ్రామాల్లో అడ్డంకులు. పోతవరంలో అభ్యర్థుల చేతుల్లోంచి నామినేషన్ కాగితాలు లాక్కొని చించేశారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు. తూర్పు చౌటపాలెంలో కేంద్రం మూసివేసి, కర్రలతో అభ్యర్థులను అడ్డుకున్నారని ఆరోపించారు. తాసంచింతల, తుమ్మల్లపాడు గ్రామాల్లోనూ టీడీపీ వర్గీయులు అభ్యర్థులను నిలువరించారని తెలిపారు. కేంద్రాల వద్ద అభ్యర్థులు ధర్నాకు దిగారు.
- **మునుగోడు, పల్నాడు జిల్లా: నామినేషన్‌కు వెళ్లండగా పోలీసులు నిలిపివేత. అమరావతి మండలం మునుగోడులో పత్రాలు సమర్పించేందుకు బయలుదేరిన వారిని పోలీసులు అడ్డుకున్నారని వైయస్సార్సీపీ నేతలు తెలిపారు.**
- ఇసుకపల్లె-గంగనపల్లె: టీడీపీపై బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఆరోపణ. పెండ్లిమర్రి మండలం ఇసుకపల్లె సర్పంచ్‌గా నామినేషన్‌కు వెళ్లిన లంకా చిన్నపరెడ్డిపై టీడీపీ శ్రేణులు దాడి చేశాయని బీజేపీ కడప జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి బుధవారం వెల్లడించారు. గంగనపల్లెలోనూ నామినేషన్‌కు వెళ్లిన బీజేపీ కార్యకర్తపై దాడి జరిగిందన్నారు. సుందుపల్లి మండలం చిన్నగొల్లపల్లెలో రెడ్డెప్పనాయుడిపై గతంలో జరిగిన దాడినీ ప్రస్తావించారు.
- **వెంకటగిరి: గెలిచిన ఎంపీటీసీలకూ బెదిరింపులు. ఎంపీపీ ఎన్నికకు ముందు ఇప్పటికే గెలిచిన వైయస్సార్సీపీ ఎంపీటీసీలను బెదిరిస్తున్నారని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఆరోపించారు. పరిషత్ ఎన్నికల్లో ప్రజాప్రతినిధులపైనా దాడులు జరిగాయని పేర్కొన్నారు.**